## బిటెక్ విద్యార్థి వెంకట్‌రెడ్డి అదృశ్యం



**ఘట్‌కేసర్, జూలై 26, ప్రభాతవార్త:** బిటెక్ విద్యార్థి అదృశ్యమైన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌కు చెందిన పీసు సురేందర్‌రెడ్డి కుమారుడు వెంకట్‌రెడ్డి (19) కీసర మండలం బోగారం సమీపంలోని హోలీమేరి ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఇడబ్ల్యుఎస్‌కాలనీలో తన స్నేహితుడి గదిలో ఉంటూ నిత్యం కళాశాలకు వెళ్తున్నాడు. ఈనెల 25 న రూమ్ నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదని అంతటా వెతికినా ఆచూకి లభించలేదని వెంకట్‌రెడ్డి మామ జక్క మనోహర్‌రెడ్డి శుక్రవారం ఘట్‌కేసర్ పోలీ స్స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో విద్యార్థి మిస్సింగ్‌కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ సైదులు తెలిపారు.

రంగారెడ్డి I వికారాబాద్ I మేడ్చల్
వార్త

## తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్


తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్

**కడ్తాల్,జులై 25 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న తహసి ల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ కె. శశాంక శుక్రవారం సందర్శించి పనులు త్వరగా పూర్తి చేయాలని పలు సూచనలు చేశారు. తహసిల్దార్ కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న ధరణి సమస్యలను పరిశీలించి పరిష్కరించాలని కార్యాలయం ఆవరణలో మంచి వాతావరణం కనిపించే లా చర్యలు తీసుకోవాలని ఆర్డీఓ సూరజ్‌కు మార్, తహసిల్దార్ ముంతాజ్‌బేగంకు సూచించారు.

## తండ్రి ఆస్తి దస్తావేజులు కాజేశారని కూతురు ఫిర్యాదు : కేసు నమోదు

**ఘట్‌కేసర్, జూలై 26, ప్రభాతవార్త:** తన తండ్రికి చెందిన ఆస్తి పత్రాలు, బంగారం, బైక్‌ను కుటుంబసభ్యులు తమకు ఇవ్వడం లేదని ఇప్పించాలని గత నెలలో హత్యకు గురైన గడ్డం మహేశ్ కూతురు తరుణి ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఘట్‌కేసర్ మాజీ ఎంపిటిసి సభ్యులు గడ్డం మహేశ్ గత నెల 15వ తేదీన హత్యకు గురైన సంగతి తెలిసిందే. హత్య అనంతరం అతని ఇంట్లో బీరువాలోని ఆస్తి దస్తావేజులు, డబ్బులు, బంగారం,బుల్లెట్ బైక్‌లను మహేశ్ తమ్ముడు విఠల్, అక్కలు తీసుకున్నారని తమకు ఇవ్వడం లేదని మహేశ్ కూతురు గడ్డం తరుణి పోలీసులను ఆశ్రయించింది. హతుడు గడ్డం మహేశ్ ఘట్‌కేసర్ అంబేద్కర్ నగర్‌లో ఉంటుండగా అతని భార్య, కూతురు వేరుగా హబ్సీగూడలో నివాసం ఉంటున్నారు. మహేశ్ అంత్యక్రియల అనంతరం బీరువాలోని ఆయనకు చెందిన స్థలాల దస్తావేజులు, డబ్బు, బంగారం, బుల్లెట్ మోటార్ సైకిళ్ల తమకు చూపించకుండా తమ్ముడు విఠల్, అక్కలు తీసుకున్నారని తమ తండ్రి హత్యకు గురయ్యా డని ఆయన ఆస్తి పాస్తులు తమకు రావాలని విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని తరుణి పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ సైదులు తెలిపారు.

## ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ అమలు చేయాలి


ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ డిక్లరేషన్‌ను అమలు చేయాలని కలెక్టరేట్ వద్ద ఆందోళన చేస్తున్న జిల్లా బిజెపి గిరిజన మోర్చ నాయకులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 26, ప్రభాతవార్త**
కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ డిక్లరేషన్ ఎన్నికల ముందు ప్రచారంలో మెనిఫేస్టోలో ప్రకటించిన విధంగ చేవెళ్ల బహిరంగసభ వేదికగా చెప్పిన విధంగ ట్రైబల్ (ఎస్టీ) డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలని మేడ్చల్ జిల్లా బిజెపి గిరిజన మోర్చల అధ్యక్షులు కేతావత్ సుధాకర్‌నాయక్, కట్ట కుమార్‌లు డిమాండ్ చేశారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌కు వారితో పాటు పలువురు బిజెపి గిరిజన మోర్చ నాయకులు విచ్చేసి ఎస్టీల డిక్లరేషన్‌ను అమలు చేయాలని నినాదాలు చేస్తూ ఆందోళన వ్యక్తం చేశారు. ఆ తరువాత జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డిని బిజెపి గిరిజనమోర్చ నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగ కె.సుధాకర్‌నాయక్, కె.కుమార్‌లు మాట్లాడుతూ 2023అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో చేవెళ్ల బహిరంగసభలో ఎస్సీ,ఎస్టీ డిక్లరేషన్‌ను ప్రకటించిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడు నెలలు పూర్తి జరిగిందని వెంటనే ఎస్టీ, గిరిజనుల డిక్లరేషన్‌ను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. సిఎం రేవంత్‌రెడ్డి వెంటనే స్పందించి గిరిజనులకు చెప్పిన విధంగ ఆ డిక్లరేషన్‌ను అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా ఎస్టీమోర్చ ప్రధాన కార్యదర్శులు జి.వెంకటేశ్, ఎం.వెంకటేశ్, వంశీ, భూక్యా, గోపి, రాజు, రాము, చందర్, హరిచందర్, కుమార్, వసంత్, సునీత, స్వప్ననాయక్ పలువురు పాల్గొన్నారు.

## క్రిస్టియన్లకు స్థల కేటాయింపును ఆపాలి

**కొత్తూర్, జూలై 26 , ప్రభాతవార్త :**
కొత్తూర్ మండలంలోని గుడిచర్ల తండాలో గల సుమారు 2ఎకరాల 10గుంటల ప్రభుత్వ స్థలాన్ని క్రిస్టియన్ సామాజిక వర్గానికి స్మశాన వాటిక నిమిత్తం ప్రభుత్వం కేటాయించనుందన్న సమాచారంతో ఈ కేటాయింపును సత్వరమే నిలుపుదల చేయాలని కొరుతూ కొడిచర్ల తండా గ్రామ ప్రజలు కొత్తూర్ మండల రెవెన్యూ అధికారికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ....కోడిచెర్ల తండా గ్రామపంచాయతీ పరిధిలో గల సర్వే నెం.198లో మొత్తం 2ఎకరాల10గుంటల ప్రభుత్వ స్థలం ఉందని, గ్రామపంచాయతీ పరిధిలో గల మొత్తం ప్రభుత్వ స్థలం ఇదేనని అన్నారు.గ్రామపంచాయతీకి ఇప్పటివరకు ఏ విధమైన ప్రభుత్వ భవనాలు, కార్యాలయాలు లేవని ఉన్న ఈ కొద్దిపాటి ప్రభుత్వ స్థలాన్ని కూడా ఇతర సామాజికి వర్గాల అవసరాల కోసం ఇచ్చి వేస్తే గ్రామపంచాయతీ ప్రజల అవసరాల కోసం నిర్మించవల్సి వచ్చే నిర్మాణాలకు గాని ఇతర ఏర్పాట్లకు గాని ఏ విధమైన ప్రభుత్వ స్థలం మిగలదని, అంతేకాకుండా ఈ యొక్క ప్రభుత్వ స్థలం తమ యొక్క నివాస గృహాలకు అనుకుని ఉన్నదని అక్కడ స్మశానాన్ని ఏర్పాటు చేస్తే తాము తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొవల్సి వస్తుందని, కావున ఈ కేటాయింపును సత్వరమే రద్దు చేయాలని తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు.వినతి పత్రం ఇచ్చిన వారిలో కోడిచెర్ల తండా ఎంపీటీసీ రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సంతోష్‌నాయక్, వార్డు సభ్యులు బిచ్చనాయక్, మోహన్‌నాయక్, విష్ణునాయక్, దేవునాయక్, కుమార్‌నాయక్, హౌరా నాయక్, రాము నాయక్, కుమార్‌నాయక్, బాల్యానాయక్, వెంకట నాయక్, గోపాల్‌నాయక్, కోరునాయక్, సూర్యనాయక్, నారియానాయక్, రఘునాయక్, గోపాల్‌నాయక్, జైపాల్, సురేష్, అనిల్, రాము, సోమ్లానాయక్, రెడ్డినాయక్, సీతారాం, కిషన్‌నాయక్, రవినాయక్, లింగనాయక్, చంద్రినాయక్, ప్రజలు ఉన్నారు.


తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న గ్రామస్థులు

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

## రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్


మొక్కలు నాటుతున్న రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, అధికారులు

**ఇబ్రహీంపట్నం, జూలై 26, ప్రభాతవార్త:** సకల జీవకోటికి ప్రకృతి వరప్రసాదంగా ఇచ్చిన పర్యావరాణాన్ని పరిరక్షిచుకోవాల్సి బాధ్యత అందరిపై ఉందని రంగారెడ్డి జిల్లా అధనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. ఇబ్రహీంపట్నం మండలం చర్లపటేల్‌గూడ గ్రామ పరిధిలోని ఓ ప్రైవేటు వెంచర్‌లోని పార్కు స్థలాల్లో వనమహోత్సం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జిల్లా అధనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, జిల్లా డిఆర్డిఓ శ్రీలత ముఖ్యఅతిథులుగా పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా అధనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. జిల్లాలో ఈ ఏడాది వన మహోత్సం కార్యక్రమంలో భాగంగా 82.59లక్షల మొక్కలు నాటుతున్నట్లు ఇప్పటికే 28.69 లక్షల మొక్కలు నాటినట్లు తెలిపారు. వర్షాలు విరిగా పడుతున్న నేపథ్యంలో ప్రతి గ్రామ పంచాయితీ పరిధిలోని గ్రామ కంఠం ఖాళీ స్థలాల్లో , ప్రభుత్వ కార్యాలయాలు, రైతుల పోలం గట్లపైన, విద్యుత్ నీటి సౌకర్యం ఉన్న చోట పంట్ల మొక్కలు ఆరు వేల మొక్కలకు తగ్గకుండా నాటాలని అధికారులకు ఆదేశించారు. అదేవిదంగా ప్రతి ఇంటికి ఐదు నుండి ఆరు మొక్కలు ఇస్తున్నట్లు ప్రజలు వాటిని ఇంటి పేరట్లో నాటుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు కర్తవ్యంగా మొక్కలు నాటాలని తద్వారా భవిష్యత్ తరాలకు శుభ్రమైన ఆరోగ్యకరమైన పర్యావరణం అందించినవారవుతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపిడి సక్రియా నాయక్, ఎంపిడిఓ వెంకటమ్మ, ఏపిఓ బి తిరుపతాచారి, ఈసి రవికుమార్, పంచా యితీ కార్యదర్శి శ్రీనివాస్, సాంకేతిక సహా యకులు శ్రీనివాస్, సునంద, ఇందిరా, క్షేత్ర సహాయకుడు జంగయ్య పాల్గొన్నారు.


రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

## రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి అన్యాయం

### ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ అధ్యక్షకార్యదర్శులు బోడ వంశి, ఏర్పుల తరంగ్

**ఇబ్రహీంపట్నం, జులై 26, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం జరిగిందని ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ అధ్యక్షకార్యదర్శులు బోడ వంశి, ఏర్పుల తరంగ్ అన్నారు. శుక్రవారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ఆర్టిసి బస్టాప్ సమీపంలో రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యారంగానికి కేవలం 7.3శాతం మాత్రమేనన్నారు. ఈ నిధులు విద్యాలయాలు, యూనివర్శిటీలు, తదితర విద్యాశకల నిర్వాహణకు తప్ప అభివృద్ధికి ఏమాత్రం సరిపోవని విమర్శించారు. తక్షణమే బడ్జెట్ సవరించి విద్యాంగానికి 30శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డివిజన్ ఉపాధ్యక్షులు శ్రీకాంత్, రాకేష్, ముబీన్, లక్ష్మణ్ కమిటీ సభ్యులు సందీప్, శివ, సైదులు, జశ్వాంత్ తదితరులున్నారు.

# వీధికుక్కలకు పూర్తిస్థాయిలో స్టెరిలైజేషన్ చేయాలి

## కుక్కల సంరక్షణపై అవగాహన


కుక్కల సంరక్షణపై అవగాహన కల్పిస్తున్న సినీనటి అమల, సీడీఎంఏ డైరక్టర్ విపి.గౌతమ్

**ఘట్‌కేసర్, జూలై 26, ప్రభాతవార్త:** వీధి కుక్కల నుంచి ప్రజలను కాపాడాలని ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ కోరారు. ఈమేరకు ఆమె శుక్రవారం హైదరాబాద్‌లో పట్టణ పరిపాలన సంచాలకులు విపి.గౌతమ్‌ను కలిసి వీధి కుక్కల సమస్య పరిష్కారం చేయాలని విజ్ఞప్తి చేశారు. జూబ్లీ హిల్స్‌లో సీడీఎంఏ కమీషనర్-డైరక్టర్ విపి.గౌతమ్, సినీనటి-బ్లూక్రాస్ సంస్థ చైర్‌పర్సన్ అక్కినేని అమల ఆధ్వర్యంలో పలువురు మున్సిపల్ చైర్మన్లు, కమీషనర్‌లతో ప్రత్యేక సమావేశం నిర్వహించి కుక్కలను సంరక్షించే విధానంపై అవగాహన కల్పించారు. బ్లూక్రాస్ హైదరాబాద్ సంస్థ ద్వారా కుక్కల సంతతిని నియంత్రించేందుకు యానిమల్ బర్త్ కంట్రోల్ (ఏబీసీ) ఆపరేషన్ చేసిన తర్వాత సంరక్షణ చేయకుండా వదిలిపెడుతున్నారని అమల తెలిపారు. ఏబీసీ సర్జరీ చేసిన తర్వాత నాలుగు రోజుల పాటు ఇంటెన్సివ్‌కేర్‌లో ఉన్న తర్వాతనే వీధి కుక్కలను బయటకు వదిలిపెటా్టలని సూచించారు. బ్లూక్రాస్ సంస్థ ప్రభుత్వ నిబంధనల మేరకే మూగజీవాలకు రక్షణ కల్పిస్తుందని మున్సిపాలిటీల్లో కుక్కలపై దాడి చేయకుండా ఏబీసీ ప్రక్రియను నిర్వహించాలని ఆమె పేర్కొ న్నారు. ఈసందర్భంగా ఘట్‌కేసర్ పట్టణంలో కుక్కల దాడిలో మహిళలు, పిల్లలు గాయాలై ఆసుపత్రిలో చేరుతున్నారని మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్ వారి దృష్టికి తీసుకువెళ్లారు. బ్లూక్రాస్ సంస్థ ద్వారా 200 కుక్కలకు స్టిరిలైజేషన్ చేయించినా పూర్తి స్థాయిలో ప్రక్రియ జరుగలేదని ఇంకా వీధి కుక్కలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆమె తెలియజేశారు. ఘట్‌కేసర్ మున్సిపల్ కమీషనర్ ఎండి.సాబేర్‌ఆలీ, సిబ్బంది పాల్గొన్నారు.



## శంషాబాద్‌లో స్వచ్ఛ నమస్కారం

**శంషాబాద్, జూలై 26, ప్రభాతవార్త:** వర్షాకాలంలో అంటువ్యాధులు ఈగలు దోమలు వ్యాపించే ప్రమాదం ఉన్నందున ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని శంషాబాద్ మున్సిపల్ కమిషనర్ బి సుమన్‌రావు సూచించారు. సిడిఎంఏ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా శంషాబాద్ మున్సిపాలిటీలోని వివిధ వార్డులలో ఆయన స్వచ్ఛ నమస్కార్ కార్యక్రమా న్ని పర్యవేక్షించారు. ప్రజలు తమ ఇళ్ల మధ్యన ఇళ్లలోపల ఉన్న పాత సామాన్లలో నిలిచి ఉన్న మురుగు నీరును తొలగించాలని సూచించారు. రోడ్డు పక్కన మురికి గుంటలలో మునిసిపల్ సిబ్బంది ఆయిల్ బాంబ్స్ వేస్తారని దాంతో ఈగలు దోమలు క్రిమి కీటకాలను ఆరికట్ట వచ్చని ఆయన తెలిపారు. మునిసిపల్ సిబ్బంద చేపట్టే పారిశుధ్య కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సుమన్ రావు సూచిం చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ అనిల్ శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మయ్య దుర్గ తదితరులు పాల్గొన్నారు.


అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆకర్షణీమైన ఫ్లాష్‌మాబ్ దృశ్యం

## కార్గిల్ యుద్ధ వీరుల ప్రాణత్యాగం చిరస్మరణీయం

**శంషాబాద్, జూలై 26, ప్రభాతవార్త:** కార్గిల్ యుద్ధంతో వీరోచితంగా పోరాడిన భారతసైనికుల ప్రాణ త్యాగాలు చిరస్మరణీమని జిఎంఆర్ సంస్థ వర్గాలు పేర్కొన్నాయి. మన సాయుధ దళాల వీరోచిత త్యాగాలకు హృదయపూర్వక నివాళిగా బొల్లారంలోని ఆర్మీ పబ్లిక్ స్కూల్‌లో ప్రతి సంవత్సరం జూలై 26న జరుపుకునే కార్గిల్ విజయ్ దివస్సును పురస్కరించుకుని జిఎంఆర్ హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆకర్షణీమైన ఫ్లాష్‌మాబ్ నిర్వహించారు. ఈ వార్షిక కార్యక్రమం కార్గిల్ యుద్ధంలో మన సరిహద్దుల ను రక్షించిన సైనికుల ధైర్యసాహసాలను స్మరిం చుకోవడమే కాకుండా దేశంపట్ల వారినిస్వార్థ అంకిత భావాన్ని గుర్తు చేస్తుంది. కార్గిల్ యుద్ధ కథను డ్యాన్స్ డ్రామా ద్వారా వివరించిన విద్యార్థులు తమ ప్రదర్శనతో అందరినీ మం త్రముగ్ధులను చేశారు.

## దేశ సాయుధ దళాల ధైర్యం, పరాక్రమానికి ప్రతీక కార్గిల్ దివస్

**కీసర, జులై26, ప్రభాతవార్త:** భారతదేశ సాయుధ దళాల ధైర్యం, పరాక్రమానికి ప్రతీక ఈ కార్గిల్ దివస్ అని నాగారం సెరినిటీ స్కూల్ కరస్పాండెంట్ నోముల జంగిరెడ్డి అన్నారు.కార్గిల్ 25వ విజయ్ దివస్ సందర్భంగా శుక్రవారం నాగారంలోని సెరినిటీ మోడల్ హై స్కూల్‌లో కార్గిల్ యుద్ధంలో పాల్గొన్న దమ్మాయిగూడకు చెందిన మాడిశెట్టి శ్రీనివాస్ బాబును నోముల జంగిరెడ్డి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కార్గిల్ పోరాటంలో అత్యున్నత త్యాగం చేసిన ధైర్యవంతులైన సైనికులకు నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జంగిరెడ్డి మాట్లాడుతూ పాకిస్థాన్‌తో జరిగిన కార్గిల్ యుద్ధంలో భారత్ విజయం సాధిం చిందన్నారు. ఈ పోరాటంలో పాల్గొన్న మాడిశెట్టి శ్రీనివాస్ బాబు మన ప్రాంతంలో ఉండటం మన అదృష్టమన్నారు.దేశ రక్షణ, సమగ్రత, సమైక్యత కోసం సైనికులు చేస్తున్న కృషిని అభినందించారు.గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ మేడ్చలల్ జిల్లా అధ్యక్షురాలు మెరుగు సునీత మాట్లాడుతూ 1999 నాటి కార్గిల్ యుద్ధంలో భరతమాత రక్షించే క్రమంలో ప్రాణ త్యాగం చేసిన సైనికులకు నివాళులు అర్పించారు. యుద్ధంలో వారు త్యాగం చేసిన ప్రాణాలను ఎన్నటికి మరువలేమన్నారు.ఆ పరాక్రమం నుంచి దేశ ప్రజలు స్పూర్తి పొందుతూనే ఉంటారని అన్నారు.మాజీ పారా మిలిటరీ జవాన్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బూర సైదయ్య గౌడ్ మాట్లాడుతూ సైనికులు వెలకట్టలేని సేవలు అందిస్తున్నారని కొనియాడారు.వారి రక్షణలో భారత ప్రజలు సుఖశాంతులతో ఉన్నారని అన్నారు.ఎన్నో క్లిష్ట సమయాల్లో దేశ పౌరులందరూ దేశ సమైక్యత, సమగ్రతల కోసం ఐక్యత పాటించడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ పారా మిలిటరీ జవానులు సంఘం నాయకులు నర్సింహ్మారెడ్డి, సీనియర్ జర్నలిస్టులు మెరుగు చంద్రమో మన్, దూసరి రవీందర్‌గౌడ్,చాప రవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.


కార్గిల్ యుద్ధంలో పాల్గొన్న మాడిశెట్టి శ్రీనివాస్ బాబును సన్మానిస్తున్న నోముల జంగిరెడ్డి

## బోనాల ఘటాల ఊరేగింపులో ఎంపి కొండా


చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

**శంషాబాద్, జూలై 26, ప్రభాతవార్త:** శంషాబాద్ పురపాలక సంఘం పరిధిలోని కాపుగడ్డలో బిజెపి నాయకులు దమ్మాయిగూడ వీరేందర్ రెడ్డి నిర్వహించిన తొట్టేల ఘటాల ఊరేగింపులో చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. తెలంగాణ సంప్రదాయం ప్రకారం నిర్వహించే ఈ వేడుకలను ప్రతి ఇంటిలో జరుపుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలు భోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైలార్దేవ్పల్లి కార్పొరేటర్, రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్‌రెడ్డి బిజెపి నాయకులు డాక్టర్ ప్రేమ్‌రాజ్ బొక్క నర్సింహారెడ్డి దేవేందర్ జగ్జీవన్‌రెడ్డి బత్కు శ్రీనివాస్ ప్రదీప్ రెడ్డి నర్సింగ్ రావు వంశీ రాహుల్ ఆశ్విని రాజ్‌షేకర్ కాంగ్రెస్ నాయకుడు దమ్మాయిగూడ సంతోష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంబరాంనంటిన బోనాల సంబురాలు

**జిల్లెడు చౌదరిగూడ, జులై 26,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరి గూడ మండలంలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం జరుపుకున్న పోచమ్మ బోనాల సంబురాలు అంబరానంటాయి. మండలంలోని తుమ్మలపల్లి, రావిర్యాల, జిల్లెడు, పెద్ద ఎల్కిచర్ల, ఎల్కగూడ తదితర గ్రామాల్లో పోచమ్మ బోనాల పండుగను అంగరంగవైబవంగ జరుపుకున్నారు.

ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని మహిళలు బోనాలెత్తుకుని గ్రామం పురవీధుల గుండ ర్యాలీగా వెళ్లి అమ్మవారి దేవాలయం చుట్టు ప్రదక్షణలు చేశారు. అనంతరం అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. తమ కుటుంబ సభ్యులందరు సుఖసంతోషా లతో వుండాలని అమ్మవాని వేడుకున్నారు. గ్రామ ప్రజలందరు సంతోషాలతో స్నెహాభా వంతో మెలగాలని గ్రామ పెద్దలు అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. వర్షాలు సకాలంలో కురిసి పాడి పంట బాగుండెల దీవించాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పెద్దలు, మహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.





## రూ.1కోటి కళ్యాణలక్ష్మీ చెక్కుల అందజేత

### కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి

**కొడంగల్,జూలై 26ప్రభాతవార్త**
ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కళ్యాణలక్ష్మీ పథకం అడపిల్లల పెళ్ళికి ఎంతో అసరాగా నిలుస్తుందని కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి అన్నారు.మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కళా ్యణలక్ష్మీ,షాదీముబారక్ లబ్దిదారులకు శుక్రవారం కడా ప్రత్యే కాకారి వెంకట్‌రెడ్డి చెక్కులు అందించారు.ఈ సందర్భంగా మండలంలోని అన్నారం,అంగడిరైచూర్,చిన్ననందిగామ,నాగారం,కస్తూర్‌పల్లి,రావులపల్లి,పెద్దనందిగామ, ప్యాలమద్ది,అప్పాయిపల్లి, చిట్లపల్లి,పర్సాపూర్, రుద్రారం,టేకుల్‌కోడ్, ఉడిమేశ్వరం, కొడంగల్ తదితర గ్రామాల్లో లబ్దిదారులకు కళ్యాణలక్ష్మీ,షాదీముబారక్ చెక్కులను అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పేదింటి అడపిల్లల పెళ్లి తల్లిదండ్రులకు భారం కాకుడదనే సదుద్దేశ్యంతో ప్రభుత్వం పథకాన్ని అమలు చేస్తున్నదని అన్నారు. మండలంలోని 15 గ్రామాలకు సంభందించి 105 మంది లబ్దిదారులకు రూ.1.01,88.054ల చెక్కులను అందించారు.ఒక్కొక్కరికి రూ.1,00,116 విలువైన చెక్కులను అందించినట్లు తెలిపారు.అంతకుముందు మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో పాఠశాల తరగతి గదులు,ప్రహరిగోడను కడా ప్రత్యేకాధికారి పరిశీలించారు. కార్యక్రమంలో తహశీల్దార్ విజయ్‌కుమార్,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నందారం ప్రశాంత్,ఎండీ.ముస్తాక్,అనందర్‌రెడ్డి,గోడల రాంరెడ్డి,వెంకటయ్యగౌడ్, గోపాల్‌రెడ్డి, సాయిలు,సంజీవ్‌రెడ్డి, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


కళ్యాణలక్ష్మీ చెక్కులను అందిస్తున్న కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి



ఇంటింటికీ మొక్కలు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన కొండల్‌రెడ్డి

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పెంచాలి

**ఘట్‌కేసర్ రూరల్, జూలై 26, ప్రభాత వార్త:** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పెంచాలని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్‌లో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి ఐదు మొక్కలను శుక్రవారం చైర్మన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి ఐదు మొక్కలు మందార, రథామనోహర, దానిమ్మ, అల్ల నేరేడు, నిమ్మగడ్డి తదితర మొక్కలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పట్టణ ప్రజలు పండ్ల మొక్కలు కావాల్సిన వారు మున్సిపల్ సిబ్బందికి తెలిపితే సరఫరా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్‌తో పాటు కమిషనర్ పి. వేమన రెడ్డి, కౌన్సిలర్ బద్దం మమతారాణి, ఏఈ. మహీపాల్, పారిశుద్ధ్య సూపర్‌వైజర్ వాణి, నాయకులు సామల బుచ్చిరెడ్డి, ఎ.బాల్‌రెడ్డి మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

**ఘట్‌కేసర్ రూరల్, జూలై 26, ప్రభాతవార్త:** రోడ్డు దాటుతున్న వ్యక్తిని ఆర్టీసీ బస్సు ఢీ కొట్టడంతో అక్కడిక్కడే ఒకరు మృతి చెందిన సంఘటన పోచారం ఐటీ కారిడార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం రాత్రి చోటు చేసుకుంది. సంఘటన వివరాలు స్థానిక పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. వరంగల్ జాతీయ రహదారిపై అన్నోజిగూడ డీ మార్ట్ వద్ద రోడ్డు దాటుతున్న గుర్తు తెలియని వ్యక్తి ( 35 )ని ఘట్‌కేసర్ వైపు నుండి ఉప్పల్ వైపు ప్రయాణిస్తున్న వరంగల్ ఆర్టీసీ డిపో బస్సు ఢీ కొట్టింది. దీంతో పాదాచారి అక్కడిక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. మృతుడి వివరాలు తెలియరాలేదని పోలీసులు తెలిపారు. ప్రమాదానికి కారణమైన బస్సును పోలీస్‌స్టేషన్‌కు తరలించి డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోచారం ఐటీ కారిడార్ పోలీసులు తెలిపారు.

## ప్రజా సంక్షేమ బడ్జెట్‌పై హర్షం వ్యక్తం చేసిన మోహన్‌రెడ్డి



**తలకొండపల్లి, జూలై 26, ప్రభాతవార్త:** తెలంగాణ ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క గురువారం అసెంబ్లీలో రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. తెలంగాణ పూర్తి స్థాయి బడ్జెట్ రూ. 291191 కోట్లు బడ్జెట్ ప్రసంగంలో భాగంగా రాష్ట్ర తలసరి ఆదాయం అప్పులు రెవెన్యూ వ్యయం మూల ధన వ్యయం వంటి వివరాలను వెల్లడించారు. అలాగే బడ్జెట్‌లో ఏ పథకానికి ఎంత నిధులు కేటాయించారు. ఏఏ శాఖకు ఎన్నినిధులు కేటాయించారనే వివరాలను బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి భట్టి వివరించారు. తెలంగాణలో రైతును రాజును చేయడమే లక్ష్యంగా కా ం గ్రెస్‌పార్టీ నేతృత్వంలోని ప్రజాప్రభుత్వం భారీ బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. ప్రజల ఆకాంక్షలకు అద్దం పడుతూ అన్ని రంగాలకు సముచిత స్థానం కల్పించిన ఈ బడ్జెట్ ను ప్రవేశపెట్టిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమా ర్కకు, సిఎం రేవంత్‌రెడ్డికి మంత్రులు జూపల్లి కృష్ణారావులకు రా ష్ట్రకి సాన్ సెల్ నాయకులు మోహన్‌రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి రవీందర్ యాదవ్ అసెంబ్లీ సోషల్ మీడియా ఇన్‌చార్జి అజీమ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శేఖర్ యాదగిరి తదితర కా ంగ్రెస్ నాయకులు మంత్రులకు దన్యవాదాలు తెలియజేశారు.

## వేలాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో సిఎల్ శ్రీనివాస్ యాదవ్ పూజలు





ఆలయంలో పూజలు చేస్తున్న సిఎల్ శ్రీనివాస్‌యాదవ్

**తలకొండపల్లి, జూలై 26, ప్రభాత వార్త:** తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో గల శ్రీవేద్రి లక్ష్మీ నరసింహస్వామి దేవాలయాన్ని శుక్రవారం తలకొండపల్లి మాజీ ఎంపిపి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్‌యాదవ్ సందర్శించారు. తలకొండపల్లి మాజీ రైతు కమిటీ అధ్యక్షుడు దశరథ్ నాయకులతో కలిసి లక్ష్మీనరిసంహ స్వామి దేవాలయంలో కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు శ్రీనివాస్ యాద వ్‌కు ఘన స్వాగతం పలికి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయాన్ని కోట్ల రూపాయలతో గ్రామస్తులందరి సహకారంతో అభివృద్ధి చేశామని రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చేసేందుకు కట్టుబడి ఉన్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## రేపే ఉద్యమకారుడు చల్మారెడ్డి వర్ధంతి సభ

**ఇబ్రహీంపట్నం, జూలై 26, ప్రభాతవార్త:** రేపే మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు, తెలంగాణ జెఎస్సి రంగారెడ్డి చైర్మన్ వెదిరె చల్మారెడ్డి ప్రథమ వర్ధంతి సభ తెలంగాణ ఉద్యమకారుల వేదిక ఇబ్రహీంపట్నం అధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ సభకు తెలంగాణ జెఎస్సి చైర్మన్ ఫ్రోఫేసర్ కోదండరాం ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కేంద్రంలోని భారత్ కన్వెన్షన్ హాల్‌లో ఉదయం 10:00గంటలకు ప్రారంభం కానున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సభలో తెలంగాణ వాదులందరు పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల వేదిక ఇబ్రహీంపట్నం నాయకులు పిలుపునిచ్చారు.

## జొమాటో డెలివరీ బ్యాగులో తరలిస్తున్న గంజాయి పట్టివేత

**మేడ్చల్, జూలై 26. ప్రభాతవార్త :** జొమాటో డెలివరీ బ్యాగులో అక్రమంగా తరలిస్తున్న గంజాయిని మేడ్చల్ ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వివరాల ప్రకారం విశ్వసనీయ సమాచారం మేరకు జొమాటో డెలివరీ బ్యాగులో గంజాయిని తరలిస్తున్నారని తెలుసుకున్న మేడ్చల్ ఎక్సైజ్ పోలీసులు మేడ్చల్ చెక్‌పోస్టు వద్ద శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలో బ్యాగులో ఉన్న 9 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ఎక్సైజ్ పోలీసులు పూర్తి వివరాలు వెల్లడించలేదు.

## ప్రియాంక చోప్రా జోనాస్‌తో కొత్త ప్రచారం

భారతీయ ప్రవాసులలో తమది అనే భావాన్ని పెం పొందించటానికి గ్లోబల్ సూపర్‌స్టార్ ప్రియాంకచోప్రాజోనాస్‌తో కొత్త ప్రచారాన్ని హెచ్ఎస్‌బిసి ప్రారంభించింది. సీని స్టార్‌తో భోజనం అనే ప్రచారం మరపు రాని స్వదేశీ రుచుల ద్వారా భారతీయ ప్రవాసులకు తమ మూలాల నుంచి వేరు చేయబడిన భౌగోళిక అంతర్యాన్ని తగ్గించడం లక్ష్యంగా పెట్టుకుంది.

# మెకానికల్ ఇంజనీర్లకు ఉజ్వల భవిష్యత్

**గౌహతి ఐఐటీ సీనియర్ ప్రొఫెసర్ రాజ్‌కుమార్ భట్టాచార్య**



సదస్సులో పాల్గొన్న భట్టాచార్య, ప్రిన్సిపాల్, ప్రొఫెసర్లు

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** మెకానికల్ ఇంజనీర్లకు ఉజ్వల భవిష్యత్ ఉందని గౌహతి ఐఐటీ సీనియర్ ప్రొఫెసర్ రాజ్‌కుమార్ భట్టాచార్య అన్నారు. చదువుతో పాటు నైపుణ్యం ఉంటే ఇంజనీర్లుగా రాణిస్తారని గుర్తు చేశారు. అధ్యయనం, పరిశోధన ఇంజనీరింగ్ విద్యార్థులకు ఎంతో కీలకమని సూచించారు. వర్ధమాన్ ఇంజనీరింగ్ కాలేజీలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం అంతర్జాతీయ సద స్సు తొలిరోజు శుక్రవారం జరిగింది. ఆరవ ఇంటర్నేషనల్ కాంగ్రెస్ ఆన్ అడ్వాన్సెస్ ఇన్ మెకానికల్ సైన్సెన్ సదస్సులో భాగంగా దేశ విదేశాల నుంచి వివిధ విభాగాలలో 80 మంది పరిశోధనా పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా భట్టాచార్య మాట్లాడుతూ ఇంజనీరింగ్‌లో పలు విభాగాలు ఉ న్నా మెకానికల్‌కు తగిన ప్రాధాన్యత ఉందన్నారు. మన దేశంలోనే కాకుండా జర్మనీ, అరబ్బు దేశాలలో మంచి ఉద్యోగావకాశాలు ఉంటాయని తెలిపారు. గడిచిన రెండేళ్లుగా మెకానికల్ విభాగం వైపు ఎక్కువమంది ఆసక్తి చూపుతున్నారని వర్ధమాన్ ప్రిన్సిపాల్ డాక్టర్ జెబీఆర్ రవీంద్ర చెప్పారు. పరిశోధన ప్రాముఖ్యత, రాబోయే ఏడవ సదస్సు గురించి ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సదస్సు కన్వీనర్ డాక్టర్ వెంకటేష్ పరిశోధన పత్రాల పుస్తకాలను ఆవిష్కరించారు. వక్తలు డాక్టర్ రాజేష్ రవి, డాక్టర్ సౌమిత్ భౌమిక్, డాక్టర్ సంతోష్‌కుమార్ గూగులోతు, లెక్చరర్ ధనరాజ్ పాల్గొన్నారు.

## సీట్ల భర్తీకి స్పాట్ అడ్మిషన్లు

**యాచారం జూలై26,ప్రభాతవార్త :** యాచారం మండల కేంద్రంగా కొనసాగుతున్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురులకు పాఠశాల,జూనియర్ కళాశాల 2024-25 విద్యా సంవత్సరానికి సిఈసి మరియు ఎంఈసి గ్రూపులలో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయుటకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎల్.నరేందర్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు.శుక్రవారం ఆయన మాట్లాడుతూ...27న (నేడు) ఉదయం 9 గంటల నుండి స్పాట్ అడ్మిషన్లు నాదర్ గుల్‌లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల కందూకూరులో నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.ఈ అడ్మిషన్లు బాలురకు మాత్రమేనని గమనించగలరని ,ఆసక్తిగల విద్యార్థులు,తల్లిదండ్రులు ఒరిజినల్ టిసి,స్టడీ ,కుల దృవీకరణ,ఆదాయ ధ్రువీకరణ,ఆధార్ కార్డుతో పాటు రెండు సెట్ల జిరాక్స్ కాపీలు,నాలుగు ఫోటోలతో స్పాట్ అడ్మిషన్‌కు రావలసిందిగా ప్రిన్సిపల్ నరేంద్ర కుమార్ తెలిపారు.

## ఎస్సీ,ఎస్టీలకు సబ్సిడీపై గడ్డి విత్తనాలు

**యాచారం జూలై26,ప్రభాతవార్త :** యాచారం మండల పశువైద్యశాలలో ఎస్సి,ఎస్టి పాడి రైతులకు గడ్డి విత్తనాలు సబ్సిడిపై అందించనున్నట్లు పశువైద్య వైద్యాధికారి రేఖ ఓ ప్రకటనలో తెలిపారు.శుక్రవారం ఆమె మాట్లాడు తూ ఎస్సి,ఎస్టి పాడి రైతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎస్సి,ఎస్టిల కోసం ప్రత్యేకంగా బొండ జొన్నల విత్తనాలను సరఫరా చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ అవకాశానినన రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## 28న ఉద్యమకారుడు చల్లారెడ్డి ప్రథమ వర్ధంతి



చల్మారెడ్డి వర్ధంతికి సంబందించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**యాచారం జూలై26,ప్రభాతవార్త :** తెలంగాణ ఉద్యమకారులు జిల్లా టిజెఎసి చైర్మన్ వెదిరే చల్మారెడ్డి ప్రథమ వర్ధంతి ఈనెల 28వ తేది ఉదయం 10 : 30 గంటలకు తెలంగాణ ఉద్యమకారుల వేదిక ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం భార త్ కన్వెన్షన్ హాల్లో నిర్వహిస్తున్నారు.అట్టి వాల్ పోస్టర్ యాచారం మండల చైర్మన్ అనుమడ్ల సత్యనారాయణ విడుదల చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రొ.కోదండరాం హాజరుకానున్నారని కావున యాచారం మండలంలోని తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన ఉద్యమకారులు పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కో కన్వీనర్ ప్రొద్దుటూరి రవీందర్ గుప్తా,విసంశెట్టి సంతోష్ గుప్తా,జయరాజు,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు తప్పకుండా జెఈ వ్యాక్సిన్ వేసుకోవాలి



విద్యార్థులకు జెఈ వ్యాక్సిన్ వేస్తున్న డాక్టర్లు

**యాచారం జూలై26,ప్రభాతవార్త :** విద్యార్థులు తప్పకుండా జెఈ వ్యాక్సిన్ వేసుకోవాలని పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డా.రాజ్యలక్ష్మి పేర్కొన్నారు.శుక్రవారం జెఈ వ్యాక్సినేషన్‌లో భాగంగా యాచారం మండలంలోని తెలంగాణ మోడల్ స్కూల్ గుంగల్ 277 మంది పిల్లలకు ఎంజేపి స్కూల్‌లో 950,కెజీబివి స్కూల్‌లో 210 మంది విద్యార్థులకు జెఈ వ్యాక్సిన్ వేశారు.ఈ సందర్భంగా డా.రాజ్యలక్ష్మి మాట్లాడుతూ...మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాలలో 9 నెలల నుండి 5 సంవత్సరాల పిల్లలకు జెఈ వ్యాక్సిన్ వేయడం జరుగుతుందని తెలిపారు.

## బదిలీపై వెళ్తున్న అధికారికి ఘనంగా వీడ్కోలు



**శంషాబాద్, జూలై 26, ప్రభాతవార్త:** శంషాబాద్ మండలంలోని ఘాన్సీమియాగూడ గ్రామ కార్యదర్శి శ్రీకాంత్‌గౌడ్ బాధ్యతలు నిర్వహించి గ్రామాభివృద్ధిలో కీలకపాత్ర వహించారని గ్రామ పంచాయతీ సభ్యులు సుమలత శ్రీనివాస్ చిలుక మరి మహేందర్ ముదిరాజ్ తెలిపారు. ఆయన బదిలీపై వెళ్తున్న సందర్భంగా శుక్రవారం ఆయనకు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా శాలువా పూలమాలలతో సన్మానించి గ్రామానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీసర్పంచ్ ఇమ్రాన్ పంచాయతీ సభ్యులు సుమలత శ్రీనివాస్‌గౌడ్ చిలుక మరి మహేందర్ ముదిరాజ్ రవిగౌడ్ కిట్టు స్థానిక నాయకులు ఆనంద్ జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు గణేష్ పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**వికారాబాద్,జులై 26, ప్రభాతవార్త:** ఓ దిన పత్రిక రంగారెడ్డి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ పై జరిగిన దాడి ని వికారాబాద్ టీయుడబ్ల్యూజె-ఐజెయు జిల్లా అధ్యక్షుడు కె.శ్రీనివాస్‌చారి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శ్రీధర్, జిల్లా కోశాధికారి కుమ్మరి రాఘవేందర్ లు శుక్రవారం ఒక సంయుక్త ప్రకటనలో ఖండించారు. ఈ ఘటన పై ఉన్నతాధికారులు స్పందించి కఠిన చర్యలు తీసుకోని, బాధితుడికి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. నిజాలను నిర్భయంగా వెలుగులోకి తీసుకువచ్చే ఒక జర్నలిస్టుపై ఇలా దాడికి పాల్పడిన సంఘటనపై సమగ్రంగా దర్యాప్తు చేపట్టాలని వారు కోరారు. లేని పక్షంలో సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు.



జేఈ టీకాలు వేయిస్తున్న మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

## జేఈ వ్యాక్సిన్‌పై అవగాహన కల్పించాలి

**కీసర, జులై26, ప్రభాతవార్త:** జేఈ వ్యాక్సిన్‌పై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం నాగారం మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో మెదడు వాపు నివారణకు విద్యార్ధులకు జేఈ టీకాలు వేయించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మెదడు వాపు వ్యాధి పందులు, దోమల ద్వారా పిల్లలకు సోకుతుందని దీనికి జేఈ టీకా సమర్ధవంతంగా పని చేస్తుందన్నారు.పిల్లల తలిదండ్రులకు జేఈ టీకాపై అవగాహన కల్పించాలని కోరారు.అంగన్‌వాడీ స్కూల్‌లలో ఒకటి నుండి ఐదు సంవత్సరాల పిల్లలకు ఈ టీకాలు వేస్తున్నారు.ఆగస్టు 14వ తేదీ వరకు ఈ టీకాలు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు వేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ కుమార్,ఎంపిహెచ్‌ఏ రంగనాయకమ్మ,మాధవి,ఆశ వర్కర్లు వాణి,సరిత,రేణుక,అంగన్‌వాడీ టీచర్‌లు రమాదేవి,స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల బెడద నుండి కాపాడాలి



కమిషనర్ రాజేంద్రకుమార్‌కి వినతి పత్రం అందజేస్తున్న రాంపల్లి కాలనీవాసులు

**కీసర, జులై26, ప్రభాతవార్త:** కుక్కల బెడద నుండి కాపాడాలని నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లి గ్రామంలో వివిద కాలనీలలో ఉన్న కాలనీవాసులు శుక్రవారం మున్సిపల్ కమీషనర్‌కి రాజేంద్రకుమార్‌కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ వీధి కుక్కల బెడద చాలా తీవ్రంగా ఉందని,చిన్న పిల్లలు పెద్దలను ఎంతో మందిని కుక్క కాటుకు బలి చేశాయన్నారు.చిన్న పిల్లలు భయభ్రాంతులకు గురి అవుతున్నారని పిల్లలు బయట ఆడుకోవడానికి కూడా వెళ్ల లేకపోతున్నారని అన్నారు.కావున వెంటనే వీధి కుక్కలను బంధించి వాటిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు వినోద్‌కుమార్,భాస్కర్‌రెడ్డి,మడిశెట్టి శ్రీహరి,ఎలిజాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా పయనిస్తుంది



నాగారంలో జిల్లా బిజేపి కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి

**కీసర, జులై26, ప్రభాతవార్త:** బిజేపి పార్టీ ఆద్వర్యంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా పయనిస్తుందని ఎమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి అన్నారు.నాగారం మున్సిపాలిటీ పరిధిలోని స్టార్ ఫంక్షన్‌హాల్‌లో శుక్రవారం మేడ్చల్ జిల్లా బిజేపి కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షుడు విక్రంరెడ్డి అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజేపి పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఇందుకు పార్టీ కార్యకర్తలు ఇప్పటి నుండే పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.వచ్చే సర్పంచ్,ఎంపిటిసి, జడ్పిటిసి, మున్సిపల్,కార్పొరేషన్ ఎన్నికల్లో బిజేపి అభ్యర్ధులను గెలిపింపించడానికి ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడాలన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ప్రజలు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు.ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి,బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్‌రెడ్డి,కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్‌గౌడ్,నాయకులు తిరుమల్‌రెడ్డి,బాలరాజు యాదవ్,వేణు గోపాల్,మునుగంటి సురేష్,మహేష్,నర్సింహ్మా,శ్యాం సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## యాక్సిడెంట్ స్థలాన్ని పరిశీలించిన సిఐ

**తలకొండపల్లి,జూలై 26, ప్రభాత వార్త:** తలకొండపల్లి మండల కేంద్రంలో గురువారం రాత్రి జరిగిన యాక్సిడెంట్‌లో మండల కేంద్రానికి చెందిన వడ్డే వేణు (19) తీవ్ర ప్రమాదానికి గురై మృతి చెందాడు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌కు కూతవేటు దూరంలో స్థానిక వివేకనంద విగ్రహం సమీపంలో గురువారం రాత్రి బోలోరే ద్విచక్రవాహనం ఢీకొని బొలెరో ఇదే గ్రామానికి చెందిన వడ్డే వేణు తీ వ్రగాయాలు అయ్యాయి. ప్రమాదవశాత్తు చికిత్స నిమిత్తం 108లో కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమద్యలో మృతి చెందాడు శుక్రవారం నాడు ప్రమాదం జరిగిన స్థలాన్ని ఆమనగల్లు సిఐ ప్రమోద్ కుమార్ తలకొండపల్లి ఎస్సై శ్రీకాంత్ సందర్శించి పంచనామా నిర్వహించారు. ప్రమాదం జరిగేందుకు తగిన కారణాలను గురించి చట్టుపక్కట వారిని బాధితులను అడిగి తెలుసుకున్నారు. సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.





## రోడ్లు ఇలా.. ప్రయాణం ఎలా?

**కేశంపేట,జూలై 26, ప్రభాత వార్త:** కేశంపేట మండల పరిధి నుంచి కాకునూరు వెళ్లే ప్రధాన రహదారిపై రోడ్డు గుంతల మయంగా ఏర్పడింది. ఇలాంటి పెద్దపెద్ద గుంతల్లో పడి తమ విలువైన వాహ నాలు పాడవుతున్నాయని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి రోడ్లపై ఇప్పటికే చాలాసార్లు ప్రమాదాలు జరిగి గాయాల పాలయ్యారని ప్రయాణికులు విచారం వ్యక్తం చేస్తున్నారు. సుందరాపురం నుంచి కాకునూరు వరకు రెండు కిలోమీటర్లు ఉంటుందని రెండు కిలోమీటర్ల మేర రోడ్లు మరి అధ్వాన్నంగా ఉన్నాయని అధికారులు పాలకుల నిర్లక్ష్యంతో ఈ రోడ్డుకు ఈ దుస్థితి వచ్చిందని ఇకనైనా అధికారులు స్పందించి రోడ్డును బాగు చేయించాలని ప్రయా ణికులు కోరుతున్నారు.

## మండలానికో విద్యాధికారిని నియమించాలి

**పిఆర్టీయూటిఎస్ ఇ.పట్నం మండల శాఖ అధ్యక్షులు వర్కాల పరమేష్**



పిఆర్టీయూటిఎస్ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో నాయకులు

**ఇబ్రహీంపట్నం, జులై 26, ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లాలోని ప్రతి మండలానికో విద్యాధికారిని నియమించి, జివో 317 బాధితులను స్థానికులను మాత్రమే జిల్లాలోకి అనుమతించాలని పిఆర్టీయూటిఎస్ ఇబ్రహీంపట్నం మండల శాఖ అధ్యక్షులు వర్కాల పరమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధి లోని దండుమైలారం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పిఆర్టీయూటిఎస్ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేసి, పిఆర్సి ఫిట్‌మెంట్ 50శాతం ప్రకటించి విద్యార్థుల నిష్పత్తికి అనుగుణంగా ఉపాధ్యాయులను రేష్నలైజేషన్ చేయాలని ప్రభుత్వన్ని కోరారు. పెండింగ్‌లోని ఐదు డిఏలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో మండల శాఖ ప్రధాన కార్యదర్శి రాజు, రాష్ట్ర బాధ్యులు జిహెచ్ఎం గోవర్ధన్, చంద్రశేఖర్, మురారి, పుణ్యశ్రీ, శ్రీనివాస్ తదితరులున్నారు.

## గ్రామ కంఠం భూమిని ఆక్రమిస్తే చర్యలు : ఎంపిఓ



గ్రామ కంఠం భూమిని స్వాధీనం చేసుకుంటున్న పంచాయతీరాజ్ అధికారులు

**ధారూర్,జులై 26, ప్రభాత వార్త:** గ్రామకంఠం భూమిని ఆక్రమిస్తే శాఖపరమైన చర్యలు తప్పవని ఎంపివో షఫీ ఉల్లాఖాన్ హెచ్చరించారు. వివరాల్లోకి వెళ్తే మండల పరిధిలోని కెరెల్లి గ్రామానికి చెందిన పి గోపాల్ కొంత కాలం క్రితం తన సొంత పొలంతోపాటు గ్రామకంఠం భూమిలో కొంత భాగం ఆక్రమించి రేకుల షెడ్డు నిర్మించి కంచె వేశాడు. పొలాలకు వెళ్లేందుకు రాకపోకలకు ఇబ్బందిగా మారింది. దీంతో స్థానికులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు రెవెన్యూ విభాగంలో సర్వే చేయించి కొంత భాగం గ్రామకంఠం భూమి అని నిర్ధారించారు. అయితే ఈ నెల 9న ఎంపివో షఫీఉల్లాఖాన్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామకంఠం భూమిని స్వాధీనం చేసుకున్నారు. ఇదిలా ఉండగా స్వాధీనం చేసుకున్న గ్రామకంఠం భూమిలో మళ్లీగోపాల్ ఇనుప కంచెను ఏర్పాటు చేశాడు. గమనించిన స్థానికులు గ్రామపంచాయతీలో ఫిర్యాదు చేశా రు. శుక్రవారం తిరిగి గ్రామ కంఠం భూమిని పోలీసుల సహాయంతో ఎంపివో రేకుల షెడ్డును తొలగించి గ్రామ కంఠం భూమిని స్వాధీనం చేసుకున్నారు.

## ప్రధానోపాధ్యాయుడికి ఘనంగా వీడ్కోలు



**మొయినాబాద్,జూలై 26, ప్రభాత వార్త:** పాఠశాల ప్రధానోపాధ్యాయులు పదవీ విరమణ సందర్భంగా ఆయనను రంగారెడ్డి జిల్లా మత్స్యకార చైర్మన్ నారాయణపురం మహేందర్ ముదిరాజ్ ప్రధానోపాధ్యాయులు నరసింహారెడ్డిని సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మహేందర్‌ముదిరాజ్ మాట్లాడుతూ గత ఎన్నో సంవత్సరాలుగా మొయినాబాద్ మండలం బాకారం గ్రామంలో గ్రామ ప్రాథమిక ఉన్నతపాఠశాలలో విద్యాబోధన చేస్తూ ఎంతో మంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దారని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయనను శాలువా పూలమాలలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు కొత్తపల్లి తిరుపతిరెడ్డి ఎస్ఎంసి మాజీ చైర్మన్ ఆమెను సువర్ణ ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు నరసింహారెడ్డి జగదీష్ చంద్ర కే నర్సింలు బి నరసిహం పద్మ భగీరథ సునంద జుబేనా బేగం శివయ్య ఎస్ఎంసి మాజీ వైస్ చైర్మన్ మాల శ్రీనివాస్ పూర్వ విద్యార్థులు విద్యార్థినులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ షాక్‌తో పాడిఆవు మృతి



**నందిగామ, జూలై 26, ప్రభాత వార్త:** నందిగామ మండలం వెంకమ్మగూడ గ్రామానికి చెందిన రైతు గుండాల లక్ష్మయ్య పాడిఆవు విద్యుత్ షాక్‌కు గురై శుక్రవారం మృతి చెందిందని కుటుంబ సభ్యులు తెలిపారు. పాడిపోషణ చేస్తూ పాలు అమ్ముకుని జీవనాధారం గడిపే రైతు లక్ష్మయ్య ఆవు మృతి చెందడంతో రైతు కుటుంబీకులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ప్రభుత్వ ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని మొరపెట్టుకున్నారు.

## నేడు కొడంగల్‌కు ఎంఐఎం పార్టీ అధినేత అసదుద్దీన్ రాక

**ఎంఐఎం పార్టీ తాలూకా అధ్యక్షులు ఎస్బీ.గుల్షన్**

**కొడంగల్,జూలై 26ప్రభాతవార్త** ఎంఐఎం పార్టీ రాష్ట్ర అద్యక్షులు,హైదరాబాద్ ఎంపీ అసదుద్దిన్ ఓవైసీ శనివారం కొడంగల్ పట్టణానికి రానున్నట్లు ఆ పార్టీ తాలూకా అద్యక్షులు ఎస్బీ.గుల్షన్ తెలిపారు.ఈ మేరకు ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడుతు మధ్యాహ్నం 2 గంటలకు కొడంగల్ పట్టణంలోని తాండూర్ రోడ్డులో గల రెడ్డి బసిరెడ్డి గార్డెన్‌లో నిర్వహించే సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు తెలిపారు.ఇందుకుగాను కొడంగల్ నియోజకవర్గ ఎంఐఎం పార్టీ నాయకులు,కార్యకర్తలు,మైనార్టీ నాయకులు,ముస్లీం సోదరులు అధిక సంఖ్య హజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.





## చల్లంగా చూడు మైసమ్మ తల్లి

### ఘనంగా అమ్మవారికి బోనాలు

**పెద్దేముల్, జులై 26, ప్రభాతవార్త:** చల్లంగా చూడు మైసమ్మ తల్లి అంటు అమ్మవారికి మొక్కులు మొక్కుకున్నారు. ఆషాడమాసాన్ని పురస్కరించుకొని శుక్రవారం పెద్దేముల్ మండలం మంబాపూర్‌లో కట్టమైసమ్మ ఆలయానికి రంగురంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. మహిళలు పెద్దఎత్తున బోనాలతో ఊరేగింపుగా వెళ్ళి ఆలయ ప్రదక్షిణలు చేశారు. అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాడి పంటలు సమృద్దిగా పండి పిల్లపాపలు సంతోషంగా ఉండాలని అమ్మవారిని మొక్కులు మొక్కుకున్నారు. గ్రామానికి చెందిన కానిస్టేబుల్ ఆశప్పఅధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోటపల్లి మార్కెట్ కమిటి వైస్‌చైర్మెన్ ఎస్. నారాయన్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లుబోయిని నారాయణ. ఆర్. శ్రావన్, సీనియర్ నాయకులు రాధక్రిష్ణరెడ్డి, ముదిని రాములు, తెరువటి నర్సిములు, తాడి అంజిలయ్య, మంగలిపాండుతదితరులు పాల్గొన్నారు.

## వీధి కుక్కల దాడిలో గొర్రె మృతి

**పెద్దేముల్, జులై 26, ప్రభాతవార్త:** వీధి కుక్కల దాడిలో గొర్రె మృతిచెం దిన సంఘటన మండలంలోని పెద్దేముల్ తాండాలో శుక్రవారం చోటు చేసుకుంది. గొర్రెల కాపరి గోపాల్ తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం ఇంటి వద్ద ఉన్న గొర్రెపై వీధిలో సంచరిస్తున్న కుక్కలు దాడి చేయడం తోగొర్రె అక్కడికక్కడే మృతిచెందిందని తెలిపారు. పెద్దేముల్ తాండాకు చెందిన రాహుల్ మాట్లాడుతూ తాండా సమీపంలోడంపింగ్ యార్డు ఉండ టంవల్ల నిత్యం తాండా పరిస రాల్లో వీధి కుక్కలు విహారం చేస్తున్నాయని అన్నారు. తాండా వాసులపై. పశువులపై కుక్కల బెడద ఎక్కువైందని ఆందోళన వ్యక్తంచేశారు. గతంలో పలుమార్లు పశువులపై కుక్కలు దాడులు చేశాయని, ఇప్పటికైన అధికారులు స్పందించి వీధికుక్కల దాడులనునియం త్రించే విధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు.



మృతిచెందిన గొర్రె

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి

### -వనమహోత్సవంలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**నారాయణఖేడ్, జులై 26, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి అవి చెట్లుగా పెరిగే వరకు రక్షించుకోవాల్సి న అవసరం ఉందని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. శుక్రవారం నియోజకవర్గంలోని ట్రైబుల్ వెల్ఫేర్ పాఠశాలలో, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వనమహోత్స వ కార్యక్రమాన్ని పురస్కరించుకుని విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ వృక్షాలను మనం కాపాడితే అవి మానవాళిని కాపాడతాయన్నారు. ఇటీవల ముగిసిన ఎండా కాలంలో ఎండ వేడిమి ఎలా ఉందో అందరికి తెలుసని, అందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కార్, వైస్ చైర్మన్ దారం శంకర్‌సేట్, నాయకులు రమేష్‌చౌహాన్, ఎంపిడిఓ శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు వివేకానంద, హన్మండ్లు, రాజేష్, సద్దాం నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాంటేషన్‌ను పరిశీలించిన మండల స్పెషల్ ఆఫీసర్

**కంగ్టి, జూలై 26 ప్రభాతవార్త:** మండల పరిధిలోని తుర్కవడగామ్‌లో జరుగుతున్న ప్లాంటేషన్ కార్యక్రమాన్ని కంగ్టి మండల ప్రత్యేక అధికారి నూతన్‌కుమార్ అగ్రికల్చర్ ఏడీ పరిశీలించారు. శుక్రవారం మండలంలో జరుగుతున్న ప్లాంటేషన్‌లో జరుగుతున్న పనులు, నాటిన మొక్కలను కాపాడాలని పంచాయతీ కార్యదర్శులను సూచించారు. కాగా గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు అందుబాటులో ఉంటూ గ్రామం పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని అన్నారు. ముందు జాగ్రత్త చర్యగా గ్రామంలో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సత్తయ్య, పంచాయతీ కార్యదర్శి సుభాష్, దేవదాస్, ఏపీఓ నర్సింహ, టీఏలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వివేకవాణి విద్యాలయంలో ఘనంగా బోనాల పండుగ



బోనాల పండుగలో శ్రీ వివేక వాణి విద్యార్థులు

**వికారాబాద్, జులై 26, ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీ వివేకవాణి విద్యాలయంలో గురువారం ఘనంగా బోనాల పండుగను జరుపుకొన్నారు. విద్యార్థినులు బోనాలు ఎత్తుకోగా, విద్యార్థులు పోతురాజుల వేష ధారణతో పలువురిని ఆకట్టుకున్నారు. ఈ సందర్బంగా పాఠశాల ప్రధానాచార్యులు ఎం. నాగయ్య మాట్లాడుతూ, బోనం అనగా నైవేద్యం అని అర్థం అని, దేవుళ్లకు నైవేద్యం సమర్పించడం ఆనాటి నుండి వస్తున్న సాంప్రదాయమని అన్నారు. సంస్కృతి సంప్రదాయాలను ప్రతి ఒక్కరు గౌరవించి పాటించాలని సూచించారు. చిన్న వయస్సు నుంచి పిల్లలు భక్తి భావం కలిగి ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పేరెంట్స్ కమిటీ కోశాధికారి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి ప్రసాద్, కౌన్సిలర్ గాయత్రి, నాయకులు లక్ష్మణ్, బూస శ్రీకాంత్, కన్నయ్య ప్రభు, కిషోర్, అమర్, సంతోష్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ షాక్‌తో వ్యక్తి మృతి

**దౌల్తాబాద్, జులై 26, ప్రభాతవార్త:** కరెంట్ షాక్‌తో ఓ వ్యక్తిమృతిచెందిన సంఘటన వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండలంలోని బిచ్చాల్ గ్రామంలో శుక్రవారంరోజు చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని బిచ్చాల్ గ్రామానికి చెందిన అంజిలప్ప(47) వ్యవసాయంతో పాటు గ్రామంలో మైనర్ కరెంటు రిపేర్లు చేసేవాడు. ఈ క్రమంలో అదే గ్రామానిక చెందిన కిష్టయ్య ఇంట్లో కరెంటు రాకపోవ దంతో రిపేరు చేసేందుకు స్తంభం ఎక్కాడు. కరెంట్ షాక్‌కు గురై స్తంభం పైనుంచి కిందపడ్డాడు. ఇది గమనించిన స్థానికులు చికిత్స కోసం అంజిలప్పను ఆసుపత్రికి తరలించగా మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ సంఘటనతో మృతుడి కుటుంబంలో విషాదం చోటుచేసుకుంది.

## గ్రామానికి బీటీ రోడ్డు వేయించండి

**షాబాద్, జులై 26, ప్రభాతవార్త :** ప్రభుత్వాలు మారినా మా గ్రామానికి రోడ్డులేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఎర్రోనిగూడ గ్రామస్థులు చేవెళ్ల ఎమ్మె ల్యే కాలె యాదయ్యకు శుక్రవారం చేవెళ్లలోని క్యాంపు కార్యాలయంలో ఆయనకు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ.....కంకర తేలి, పెద్ద పెద్ద గుంతలు ఏర్పడిన రోడ్డుఎపై మేము ఎలా ప్రయాణించాలన్నారు. మ ల్లారెడ్డిగూడ స్టేజీ నుండి ఎర్రోనిగూడ గ్రామం మూడు కిలోమీటర్ల మేర మట్టిరోడ్డు పూర్తిగా దెబ్బ తిందని, మా గ్రామానికి బీటీ రోడ్డు వేయించాలని అన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కావలి చంద్రశేఖర్, మాజీ ఉపసర్పంచ్ సామ ప్రతాప్‌రెడ్డి, గ్రామస్థులు సుదర్శన్, మ ల్లారెడ్డి, నర్సిం హారెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# చిన్నపాటి వర్షానికి రోడ్లు చిత్తడి చిత్తడి

### పట్టించుకోని పాలకులు, అధికారులు

**సిద్దిపేట రూరల్, జూలై 26, ప్రభాతవార్త :** సిద్దిపేటలో జరిగిన అభివృద్ధి దేశానికి, రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తుందని డబ్బా కొట్టుకోవమే తప్ప జిల్లా కేంద్రంలోని 18 వార్డులోని హనుమాన్‌నగర్, శంకర్‌నగర్‌లో వర్షానికి బురదమయైన రోడ్లను చూస్తుంటే అభివృద్ధి ఎలా ఉందో అర్థమవుతుంది. ఆయాకాలనీలో సీసీరోడ్లు లేకపోవడంతో చిన్నపాటి వర్షానికి బురదమయంగా మారుతుండడంతో బాటసారులు, వాహనచోదకులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. కనీసం కాలినకడన నవడవలంటే నడవలేని స్థితిలో రోడ్లు బురద మాయంగా మారిపోతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ చైర్మన్, కమిషనర్ స్పందించి బురదమయంగా మారుతున్న రోడ్లను సీసీ రోడ్లుగా మార్చాలని అయా కాలనీల ప్రజలు కోరుతున్నారు.

### ఎవరికి చెప్పిన పట్టించుకోవడం లేదు
### కౌన్సిలర్ అడ్డగట్ట కావేరి అంజి

18వ వార్డులోని వివిధ కాలనీలో ప్రజలు పలు సమస్యలతో సతమతమవుతున్నారని.. సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ చైర్మన్‌కు, మున్సిపల్ అధికారులకు ఎన్ని సార్లు మొరపెట్టుకున్న ఫలితం మాత్రం శూన్యమని కౌన్సిలర్ అడగట్ట కావేరిఅంజి, బీఆర్ఎస్ నాయకులు అడగట్ట శేఖర్ అవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ వార్డు నుంచి వివిధ పన్నుల రూపంలో కోట్లరూపాయాల ఆదాయం అందిస్తున్న వార్డులో ప్రజల సమస్యలను మాత్రం పరిష్కరించడం లేదన్నారు. హనుమాన్‌నగర్, శంకర్‌నగర్‌లో వివిధ రూపాలలో సుమారు కోటి పది లక్షలు వసూలు చేశారని వారు ఆరోపించారు. వసూలు చేసిన డబ్బులతోనైనా బురదమయంగా మారుతున్న రోడ్లలో సీసీరోడ్లు వేయాలని విన్నవిస్తే పట్టించుకునే నాథుడు లేడని వాపోతున్నారు. గత వారం రోజుల క్రితం మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందించిన ఫలితం శూన్యమంటున్నారు.



హనుమాన్‌నగర్‌లో బురదమయంగా మారిన రోడ్డు



పట్టణంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న బిజెపి నాయకులు

## బిజెపి ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

**జహీరాబాద్, జులై 26, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో సంగారెడ్డి జిల్లాకు అన్యాయం చేశారని భారతీయ జనతా పార్టీ నాయకులు శుక్రవారం ఆందోళన వ్యక్తం చేశారు. పట్టణంలోని జాతీయ రహదారిపై ఆర్‌టిసి బస్టాండ్ సమీపంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను నాయకులు దగ్గం చేశారు. ఈ సందర్బంగా పార్టీ జహీరాబాద్ అసెంబ్లి కన్వీనర్ నౌబాద్ జగన్నాథం మాట్లాడుతూ సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టులకు బడ్జెట్‌లో నిధులు కేటాయించకపోవడం రైతులను దగా చేయడం కాదా అని ప్రశ్నించారు. మైనార్టీ సంక్షేమ కొరకు మూడు వేల కోట్లు ప్రకటించిన ప్రభుత్వం దేవాదాయ శాఖకు బడ్జెట్‌లో నయాపైసా కేటాయించకపోవడం హిందువులను అవమానించడం కాదా అని మండిపడ్డారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికారి ప్రతినిధి బక్కయ్యగుప్త, జిల్లా సహ కోశాధికారి శ్రీనివాస్‌గుప్తా, పట్టణ అధ్యక్షులు విశ్వనాథ్ స్వామి, ఆయా మండలాల అధ్యక్షులు, నాయకులు వైద్యనాథ్, ఓంకార్ యాదవ్, బంటు విశ్వనాథ్, శ్రీకాంత్, ఎంజి దుర్గయ్య, కిష్టన్న, మోహన్, బండి వెంకట్, విశ్వనాథ్‌యాదవ్, పూల సంతోష్, సోమ అనిల్, ప్రశాంత్ పాటిల్, సతీష్, రాఘవేందర్ నాయక్, పాలింకర్ సంతోష్, మల్లేష్, హరీష్, రమేష్, నీలేష్, బోద రాజు, ప్రవీణ్, శ్రీకాంత్, గోపాల్, శ్రీనివాస్ యాదవ్, శేఖర్, దశరథ్, జగదీష్, రమేష్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీని అమలు చేయడం హర్షణీయం

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పుట్ట నర్సింగరావు

**గుమ్మడిదల, జూలై 26 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడంతో అన్నదాతలు ఆనందంలో మునిగి తేలారు. శుక్రవారం రైతులనుఉద్దేశించి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పుట్ట నర్సింగరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి రైతుకు 2 లక్షల రుణమాఫీని అమలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, రైతు సంరక్షణ సమితి అధ్యక్షులు సింగ్‌రెడ్డి భాస్కర్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ఇచ్చిన మాటను హేళన చేసిన బీఆర్ఎస్, బీజేపీ నేతలకు చెంపపెట్టులా అయిందన్నారు. ఇచ్చిన మాటను సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, దీవెనలతో రైతులను ఇచ్చిన మాట నిలబెట్టుకుంది కేవలం కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. గత ప్రభుత్వం రైతులకు ఇచ్చిన దొంగ హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని గుర్తు చేశారు. ఆగస్టు 15 లోగా రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం మూడు దఫాలుగా రుణమాఫీ చేసి రైతుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందన్నారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో కూడా లేని విధంగా రైతుల పట్ల ఏకాగ్రత కలిగిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. దేశంలోనే ఒకేరోజు తొలిసారిగా 7000 కోట్ల రూపాయలను 11 లక్షల 50 వేల మంది రైతులకు రుణమాఫీ చేసి ఆ మొత్తాన్ని రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతులు కృతజ్ఞతగా స్వచ్ఛందంగా సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తూ సంబరాలు జరుపుకోవడం నిదర్శనమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పురాతన కట్టడాలపై అవగాహన

**వెల్దుర్తి, జూలై 26 ప్రభాతవార్త:** నూతన విద్యావిధానం 2020 ప్రారంభమై నాలుగు సంవత్సరాలు పూర్తయిన సందర్బంగా తెలంగాణలోని అన్ని పాఠశాల్లో శిక్ష తత్సహ అనే కార్యక్రమం నిర్వహించాలని అధికారులు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని వెల్దుర్తి ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య తెలిపారు. అందులో భాగంగా శుక్రవారం హిల్లింగ్, గ్రామంలో గల పురాతన కట్టడాలు, పురాతన ఆలయాలను పాఠశాల ఉన్నత విద్యార్థులకు చూపించి అవగాహన కల్పించడం జరిగింది. అందులో భాగంగా పురాతన విఠలేశ్వర స్వామి ఆలయం, పరిసర ప్రాంతాలను విద్యార్థులకు చూపించడం జరిగిందని, కట్టడాలపైన రిటైర్డ్‌ఉపాధ్యాయులు వెంకటరమణ వివరించడం జరిగిందన్నారు. వీటివల్ల విద్యార్థులకు విషయ అవగాహన పెరిగి వారి విద్యా బుద్ధికి దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య, ఉపాధ్యాయులు శ్రీనివసారావు, నరసింహారెడ్డి, నవనీత, అమూల్య, వెంకారెడ్డి, జయసుధ, రేణుక తదితరులు పాల్గొన్నారు.



మాచ్నూర్‌లో అధికారుల తీరుపై నిరసన వ్యక్తం చేస్తున్న గ్రామస్థులు

## 30 ఇళ్ల స్థలాలు ఇతరకు కేటాయింపు

### అధికారుల తీరుపై మాచ్నూర్ గ్రామస్థుల నిరసన
### -బహిరంగంగా విచారణ చేయాలని గ్రామస్థుల డిమాండ్

**ఝరాసంగం, జూలై 26, ప్రభాతవార్త:** మండలంలోని మచ్నూర్ గ్రామస్థులు అధికారుల తీరుపై ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామంలోని ఒకరి ఇంటిని ఆ కుటుంబ సభ్యులకు తెలియకుండా మరో వ్యక్తికి, ఇతర గ్రామానికి చెందిన వ్యక్తుల పేర్లపై మార్పిడి చేసి అన్యాయానికి తెగపడ్డ విషయం పాఠకులకు విధితమే. గ్రామంలో జరిగిన అవకతవకలపై గ్రామస్థులు అధికారులకు ఫిర్యాదు చేయడంతో శుక్రవారం డిఎల్‌పిఓ అమృత, మండల ప్రత్యేక అధికారి హైనిస్, ఎంపిడిఓ సుధాకార్‌లు గ్రామంలోని పంచాయితీ కార్యాలయంలో విచారణ చేపడుతుండగా గ్రామస్థులు బహిరంగంగా గ్రామంలో విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ పంచాయితీ కార్యాలయం ముందు నిరసనకు దిగారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ నరేష్ గ్రామానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించి గ్రామస్థులకు నచ్చచెప్పడంతో సఫలీకృతులయ్యారు. సరైన తీరుగా విచారణ చేపట్టి బాధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని అధికారులు గ్రామస్థులకు హామి చేశారు.

## అన్ని దానాలకన్నా రక్తదానం మిన్నా: సిఐ

**నారాయణఖేడ్, జూలై 26 ప్రభాతవార్త:** అన్ని దానాల కన్నా రక్తదానం మిన్న అని సీఐ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని శ్రీమహాలక్ష్మి ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి అపూర్వ స్పందన లభించింది. కార్గిల్ విజయ్ దివస్ 25వ వార్షికోత్సవం సందర్బంగా నారాయణఖేడ్‌లో బ్లడ్‌డోనర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి భారీ స్పందన వచ్చింది. ఈ సందర్బంగా నారాయణఖేడ్ సీఐ. శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ వీరజవానుల కోసం రక్తదానం చేయడం ఎంతో అబినందనీయమన్నారు. దేశం కోసం అసువులు బాసిన మన వీర జవానులు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దేశం కోసం పోరాడుతున్నారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ బ్లడ్ డోనర్స్ వ్యవస్థాపకులు ముజహద్ చిస్తీ, సభ్యులు ఓంప్రకాష్, కోటారి నర్సింలు, సంతోష్‌రావుపాటిల్, ఎస్. చిరంజీవి, అర్జున్, నాథన్ ద్యాని, సంగమేశ్వర్‌పాటిల్, రాజుకుమార్, శ్రీమహలక్ష్మి ఆసుపత్రి సిబ్బంది మహ్మద్, శేఖర్, విఠల్, ప్రభుత్వ వైద్యులు శ్రీరంగం, సంగారెడ్డి ప్రభుత్వ బ్లడ్ బ్యాంకు కౌన్సిలర్ విజయ్, ఖేడ్ బ్లడ్ స్టోరేజి సెంటర్ సిబ్బంది సత్యనారాయణ, జగన్, స్టాఫ్ నర్సు లత, రాథోడ్, సుధాకర్, దత్తు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

**కొల్చారం, జూలై 26 ప్రభాతవార్త:** పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం అని కొల్చారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు రమేష్, పంచాయితీ కార్యదర్శి అంజయ్యలు అన్నారు. శుక్రవారం కొల్చారంలో డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఇంటి పరిసరాల్లో నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. ఇళ్లలో డ్రమ్ములు, కుండీలలో, టైర్లల్లో నిలువ ఉన్న నీళ్లను పారబోయించారు. నిలువ ఉన్న నీటిలో దోమలు వ్యాప్తి చెంది వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈవో మదన్‌మోహన్, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు ఉన్నారు.

## విద్యా వలంట్లీను నియమించాలి

**మనూర్, జూలై 26, ప్రభాతవార్త:** విద్యా ప్రమాణాలు, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలోపెట్టుకుని మండలంలోని ఏకోపాధ్యాయ పాఠశాలల్లో, పోస్టులు ఖాళీగాఉన్న పాఠశాలల్లో విద్యావలంటీర్లను నియమించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇటీవల ఉపాధ్యాయుల బదిలీలు చోటుచేసుకోగా మండలంలోని ఆయా పాఠశాలల నుంచి 13 మంది యస్‌జిటి, యుపిఎస్ నుంచి 12 మంది, ఉన్నత పాఠశాలల నుంచి 13 మంది ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లిపోయారు. ఉపాధ్యాయుల బదిలీలలో మండలంలోని పలు పాఠశాలల్లో ఏకోపాధ్యాయ పాఠశాలలు ఉన్నాయి. డిఎస్‌సి నియామకాలు నిర్వహించి ఉపాధ్యాయులు పాఠశాలలకు వచ్చేందుకు మరో రెండు, మూడు నెలలు పట్టే అవకాశం ఉంది, అంత వరకు ఏకోపాధ్యాయ పాఠశాలల్లో విధులు నిర్వహించే ఉపాధ్యాయులు సెలవుపైవెళితే పాఠశాల మూతపడక తప్పదు. విద్యార్థుల చదువులను దృష్టిలో పెట్టుకుని విద్యావలంటీర్లను భర్తీ చేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాఘవాచారి జోషి జిల్లా అధికారులకు సూచించారు.

# అలియాబాద్ పల్లె దావఖానాకు చేయూత

**శామీర్‌పేట, జూలై 26, ప్రభాతవార్త**

అలియాబాద్‌లోని పల్లె దావాఖానా (ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్)కు బిఇ లిమిటెడ్ కంపెనీ వారు డాట్లా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు సౌకర్యాలను కల్పించటానికి చేయూత నందించారు. సుమారు 7లక్షల రూపాయల విలువ చేసే సోలార్, వీల్‌చైర్స్, టేబుల్స్, వాటర్‌డిస్పెన్సరీ, మెడికల్ ర్యాక్స్, పర్నిచర్, ఇతర వస్తువులను పల్లె దావాఖానాకు వారు అందజేశారు. శుక్రవారం శామీర్‌పేట మండలంలోని అలియాబాద్‌లోని పల్లె దావాఖానాకు బిఇ లిమిటెడ్ వారు డాట్లా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాటిని విరాళంగ ప్రజలకు ఆరోగ్య సౌకర్యాలు అందించటానికి పంపిణీ చేసినట్లు సిఎస్ఆర్ ఆర్మ్ ఆఫ్ బయోలాజికల్ లిమిటెడ్ సిఇఓ లక్ష్మీనారాయణ తెలిపారు. పల్లె దావాఖానాతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు కావాల్సిన వస్తువులను సమకూర్చుతామని తెలిపారు. కంపెనీ తరపున సమాజసేవ అందించటానికి వైద్యం, విద్యకు ముందుకు రావటం జరిగిందన్నారు. సమాజ సేవ చేయాలన్న ఆలోచనతో సేవా కార్యక్రమాలను తీసుకుని అందజేస్తున్నట్లు తెలిపారు. తాము అందించిన వస్తువులను, సామాగ్రిని సద్వినియోగం చేసుకోవాలని మంచిగా ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు. సోషల్ రెస్పాన్స్ బిలిటి కింద సమాజ సేవా కార్యక్రమంలో భాగంగ ఈ సేవా కార్యక్రమాన్ని తీసుకున్నామన్నారు. ఆ తరువాత పల్లె దావాఖానా ప్రాంగణంలో బిఇ కంపెనీ వారు, డాట్లా ఫౌండేషన్ వారు సిఇఓ, ప్రతినిధులు మొక్కలను నాటారు. ఈ ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచు గుర్క కుమార్, మండల రైతుబంధు అధ్యక్షులు, నాయకులు కె. కృష్ణారెడ్డి, కంపెనీ ప్రతినిధులు రుద్రరాజు ప్రభాకర్, కృష్ణ చైతన్య, శామీర్‌పేట పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ రవీందర్, డాక్టర్ సంగీత, ఎఎన్ఎంలు పారిజా, ఆశావర్కర్లు లలిత, సరిత, మాదవి, ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.



అలియాబాద్‌లోని పల్లె దావాఖానాకు సోలార్‌ను, పలు వాటిని పంపిణీ చేసిన బిఇ లిమిటెడ్, డాట్లా ఫౌండేషన్‌వారు చేయూత నందించిన దృశ్యం

## రేపు దోసపల్లిలో గ్రామ దేవతలకు భోనాల పండగ

**మనూర్, జూలై 26, ప్రభాతవార్త:** ఈ నెల 28వ తేదీన మండలంలోని దోసపల్లి గ్రామ దేవతలకు బోనాల పండగను నిర్వహిస్తున్నట్లు గ్రామస్థులు పేర్కొన్నారు. ఉదయం 7 గంటలకు గణపతి పూజ, గౌరీ పూజ, స్వస్తి పున్యాహవచనం, నవగ్రహ అష్టదాక్ష్వాలక సహిత మండపారాదన, అమ్మవారి విశేషంగ ఘటాభిషేకం, అలంకరణ లక్ష్మీ గణపతి సహిత, దేవి మూల మంత్ర హవనము, పూర్ణాహుతి, మహా మంగళహారతి తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు ఉంటాయన్నారు. మధ్యాహ్నం 12.30 గంటలకు బోనాల కార్యక్రమం, సాయంత్రం 5 గంటలకు అమ్మవారి ఊరేగింపు జరుపుకుంటారన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్, ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శెట్కార్, ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నగేష్ శెట్కార్, డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల శేఖర్‌రెడ్డి హాజరవుతున్నట్లు గ్రామస్థులు పేర్కొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని అమ్మవార్లను దర్శించుకుని అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని గ్రామస్థులు వినతి చేశారు.

## రైతు బీమాను సద్వినియోగం ఏసుకోవాలి



రైతు బీమాకై ధరఖాస్తులు అందచేస్తున్న రైతులు

**నాగల్‌గిద్ద, జూలై 26, ప్రభాతవార్త:** ప్రభుత్వం కల్పిస్తున్న రైతు బీమాను అర్హులైన ప్రతి రైతు (18-59 సంవత్సరాలు) సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసామాధికారి అంబికసోని సూచించారు. శుక్రవారం కరస్‌గుత్తి గ్రామంలో ఏఈఓ అందుకున్న రైతు బీమా దరఖాస్తులను అంబికా సోని పరిశీలించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ రుణమాఫీకి సంబంధించిన రైతులందరూ తమ రుణమాఫీ గ్రీవనేస్ స్థానిక వ్యవసాయ అధికారుల వద్ద ధరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏడిఏ నూతన్ కుమార్, ఏఓ శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశం, ఏఈఓలు స్రవంతి తదితరులు ఉన్నారు.

## వెల్దుర్తి ఎంపిడివోగా బాధ్యతలు స్వీకరించిన ఉమాదేవి

**వెల్దుర్తి, జూలై 26 ప్రభాతవార్త:** వెల్దుర్తి మండల ఎంపీడీవోగా పనిచేసిన జగదీశ్వరచారి పదవీ విరమణ చేశారు. అప్పటి నుండి ఇంచార్జి ఎంపీడీవోగా ఎంపీవో విఘ్నేష్వర్ బాధ్యతలు నిర్వహించారు. కాగా సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలంలో ఎంపీడీవోగా పనిచేసిన ఉమాదేవి బదిలీపై వెల్దుర్తికి వచ్చారు. శుక్రవారం ఆమె వెల్దుర్తి మండల నూతన ఎంపీడీవోగా ఉమాదేవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబాటులో ఉంటానని, ప్రజాప్రతినిధులు, గ్రామ కార్యదర్శులు గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు, సీజనల్ వ్యాధులు సోకకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.

## గంజాయిని సాగు చేస్తే పథకాలు కట్ : ఎస్ఐ

**సిర్గాపూర్, జూలై 26, ప్రభాతవార్త:** మండలంలో గంజాయి సాగు చేసినా రవాణా చేసిన కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు. శుక్రవారం ఎస్ఐ మాట్లాడుతూ గంజాయి సాగు చేసినా, రవాణా చేసినా, సేవించినా, కొనుగోలు చేసినా ప్రభుత్వం అందిచే సంక్షేమ పథకాలను రద్దు చేయడంతోపాటు సదరు వ్యక్తులపై కేసులు నమోదు చేసి ఊసలు లెక్కిస్తామన్నారు. రైతు బంధు, విద్యుత్ సరఫరా, పంట భీమా తదితర ప్రభుత్వం పథకాలను నిలిపివేయడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో గంజాయి సాగు చేసినా, రవాణా చేసిన సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్ఐ హామి చేశారు.

## అంసానిపల్లి ప్రాథమిక పాఠశాలను సందర్శించిన ఎంఇవో



ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న మండల విద్యాధికారి నీలకంఠం

**కొల్చారం, జూలై 26 ప్రభాతవార్త:** మండల పరిధిలోని అంసానిపల్లి ప్రాథమిక పాఠశాలను శుక్రవారం మండల విద్యాధికారి నీలకంఠం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్బంగా ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు పట్టికలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని, విద్యాబోధనకు సంబంధించిన విషయాల గురించి ఉపాధ్యాయులకు వివరించారు. అలాగే మధ్యాహ్న భోజనం వండే తీరును పరిశీలించి వారికి తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి సత్యనారాయణ, పాఠశాల ఉపాధ్యాయురాలు గీతాదేవి, సీఆర్పీలు శ్రీనివాస్, చౌరిగారి సాయికుమార్ తదితరులు ఉన్నారు.

## పిజియోదెరపిస్ట్ పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ

### జిల్లా విద్యాదికారి జి.రేణుకదేవి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, జులై 26, ప్రభాతవార్త:** పిజియోథెరఫి పోస్టులకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా విద్యాదికారి జి. రేణుకదేవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్బంగా రేణుకదేవి మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాలోని (7) మోమిన్‌పేట్, మర్పల్లి, నవాబ్‌పేట్, వికారాబాద్, ధారూర్, చౌడాపూర్, కోటపల్లి మండలాలలో ప్రత్యేక అవసరాలు గల (సిడబ్ల్యుఎస్ఎన్) విద్యార్థులకు ఫిజియోథెరఫి చేయుటకు అవసరమైన పిజియోథెరఫిపోస్టులకు అర్హులైన బ్యాచిలర్ ఆఫ్ పిజియోథెరఫి (బిపిటి)తో పాటు పార మెడికల్ అసోసియేషన్లో రిజిస్ట్రేషన్ కలిగిన వారి నుంచి దరఖాస్తులుస్వీకరిస్తున్నట్లు చెప్పారు. పై అర్హతలుకలిగిన జిల్లా స్థానిక అభ్యర్థులు జిల్లా విద్యాశాఖాదికారి కార్యాలయం వికారాబాద్‌లో తమ దరఖాస్తులనుఈ నెల 31 వరకు సమర్పించాలని కోరారు.

## ఈత మొక్కలు నాటిక ఎక్సైజ్ సిఐ, ఎస్ఐ

**వెల్దుర్తి, జూలై 26 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని కుడిచెరువు కట్టపై శుక్రవారం 75వ వన మహోత్సవం సందర్బంగా ఎక్సైజ్ సీఐ రాణి, ఎస్ఐ విజయ్‌ల ఆధ్వర్యంలో ఈత మొక్కలను నాటారు. ఈ సందర్బంగా కుడి చెరువుకు ఇరువైపులా ఈత మొక్కలను నాటారు. నాటిన మొక్కలను సంరక్షించాలని, రాబోవు తరాలకు స్వచ్ఛమైన వాతావరణం అందించడానికి ఎంతో దోహదపడతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవంలో గీత కార్మిక వృత్తి సంరక్షణ కొరకు చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమాలను ప్రజలు భాగస్వాములై విజయవంతం చేయాలన్నారు. స్థానిక గీత పారిశ్రామిక సంఘం ఆధ్వర్యంలో ఈత మొక్కలను నాటారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు శేఖాగౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ కిష్టాగౌడ్, నాయకులు నర్సింహా గౌడ్, ఎక్సైజ్ శాఖ సిబ్బంది దుర్గారెడ్డి, ఇంచార్జి ఎంపీడీవో విఘ్నేశ్వర్, ఎపీవో రాజు, శేఖర్‌గౌడ్, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ రాములు, శంకర్‌గౌడ్ పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు సోకకుండా జగ్రత్తలు తీసుకోవాలి

**వెల్దుర్తి, జూలై 26 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ప్రజలకు సీజనల్ వ్యాధులు సోకకుండా చర్యలు తీసుకోవాలని, మిఠాయిల దుకాణదారులు నాణ్యమైన తినుబండారాలను విక్రయించాలని తహశీల్దార్ తులసీరామ్ అన్నారు. శుక్రవారం వెల్దుర్తిలోని మిఠాయిల దుకాణం వద్ద దుకాణాదారులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ తులసీరామ్ మాట్లాడుతూ ప్రజలకు వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు సోకకుండా పరి శుభ్రతను పాటించాలని, నాణ్యమైన తినుబండారాలు అందించి ఆరోగ్యాలను కాపాడాలన్నారు. చెత్తా చెదారం లేకుండా పారిశుద్ధ్యాన్ని పాటిస్తూ ఎప్పటి కప్పుడు శుభ్రపరచుకోవాలన్నారు. లేనట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఈవో బలరాంరెడ్డి, వైద్య సిబ్బంది, పాల్గొన్నారు.

**మెరుగైన నిల్వ పరిష్కారాలను అందించేలా వెస్టర్న్ డిజిటల్ సిసి టీవీ**

ట్రాఫిక్ సిగ్నల్స్ నుంచి షాపింగ్ సెంటర్స్ స్కూల్స్ ఇల్లు ఇలా అన్ని చోట్ల సిసి టీవిలు ఎక్కువగా ఉంటున్నం దువల్ల సరైన స్టోరేజ్ పరిష్కా రాన్ని ఎంచుకోవడం అనేది చలా ముఖ్యంగా మారింది. అన్ని స్టోరేజ్ డ్రైవ్లను స్పష్టించడం సమానంగా జరగదు. తనిఖీ కోసం నిర్దిష్టంగా ఎంచుకున్న వాటి పనితీరు సిసి టీవి సిస్టమ్‌కి నమ్మ కంగా ఉంటుంది.